18వ వసంతంలోకి..
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
బుధవారం 6 నవంబర్ 2024 పేజీలు 8

## సాంకేతికతతో.. ట్రాఫిక్ నియంత్రణ



- అస్త్రం యాప్, లైవ్ డ్రోన్ కెమెరాల ద్వారా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ

**విజయవాడ క్రైం, నవంబర్ 5, మేజర్ న్యూస్** : నగరంలో విపరీతంగా పెరిగిపోతున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రించే దిశలో భాగంగా నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి రాజశేఖర్ బాబు వినూత్నంగా ఆలోచించి 2

# మచిలీపట్నం - రేపల్లె రైల్వే లైన్ సాధిస్తాం

- సర్వేకు ఆర్డర్ వచ్చింది
- ఎంపీ వల్లభనేని బాలశౌరి
- ఎంపీ లాడ్స్ నిధులు రూ.16.60 లక్షలతో నూతనంగా నిర్మించిన నాలుగు సీసీ రోడ్ల ప్రారంభం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్** : మచిలీపట్నం – రేపల్లె రైల్వే లైన్ కోసం కృషి చేస్తున్నట్లు మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి తెలిపారు. మంగళవారం స్థానిక తొమ్మిదవ వార్డులో ఎంపీ లాడ్స్ నిధులు రూ. 16.60 లక్షలతో నూతనంగా నిర్మించిన నాలుగు సీసీ రోడ్లను ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, మాజీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ నియోజవర్గంలో గ్రామాల మధ్య కనెక్టివిటీ వంతెనలు అన్ని అభివృద్ధి చేస్తామన్నారు. మచిలీపట్నం రేపల్లె లైన్ సర్వేకు ఆర్డర్ వచ్చిందని, రానున్న ఒకటి రెండు ఏళ్లలో రైల్వే లైన్ సాధిస్తామనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో యువ నాయకులు మండలి వెంకట్రామ్ సర్పంచుల సంఘం అధ్యక్షులు చిలకలపూడి పాపారావు, మిగతా 2లో...



జూనియర్స్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్-2024 వేడుకల్లో క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి 2

## 9న సీ- ప్లేన్

మొట్టమొదటిసారిగా విజయవాడలో ప్రారంభోత్సవం



2లో

## వేధించే వైద్యుడు మాకొద్దు




- నిధులు బాయ్ కట్ చేస్తూ వైద్య సిబ్బంది నిరసన
- విచారణలో డీఎం&హెచ్ఓకు ఆవేదన వ్యక్తం చేసిన వైద్య సిబ్బంది
- డాక్టర్ వేదరాజ్‌ను దీర్ఘకాలిక సెలవులోకి వెళ్లాలని డీఎం&హెచ్ఓ ఆదేశం

వివరాలు 2లో



డాక్టర్ వేదరాజ్

## సంసిద్ధం కావాలి



- పంచాయతీల అభివృద్ధి కోసం ప్రణాళికలు పక్కాగా రూపొందించాలి
- కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**మచిలీపట్నం మేజర్ న్యూస్** : గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం ప్రణాళికలు పక్కాగా రూపొందించేందుకు సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు.. మంగళవారం ఉదయం నగరంలోని జెడ్పీ మీటింగ్ హాలులో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారుచేయుటపై జడ్పీ ఆధ్వర్యంలో టీ.ఓ.టి. లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ తొలుత జాతిపిత మహాత్మా గాంధీ, మిగతా 2లో...





సందడిగా నాగుల చవితి పర్వదినం

## నాగేంద్రుని అనుగ్రహం కోసం.. తరలివచ్చిన భక్తగణం

**విజయవాడ మేజర్ న్యూస్** : దీపావళి అమావాస్య తర్వాత వచ్చే కార్తీక శుద్ధ చతుర్థి తిథిని నాగుల చవితి పండుగగా జరుపుకోవడం ప్రతీతి. నాగుల చవితినాడు నాగేంద్ర స్వామిని శివ భావంతో ఆరాధిస్తే రోగరహిత జీవితంతో పాటు సుఖ సంతోషాలు లభిస్తాయని హిందువుల విశ్వాసం. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని తాడేపల్లి, విజయవాడ క్లబ్ సమీపంలోని కొండపావులూరి గార్డెన్స్‌లో 7

(మొదటిపేజీ తరువాయి)



## సాంకేతికతతో ట్రాఫిక్ నియంత్రణ

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుని లైవ్ డ్రోన్ కెమెరాల (లైవ్ డ్రోన్ ఇంటిగ్రేటెడ్ టు కమాండ్ కంట్రోల్), అస్త్రం యాప్ ల ద్వారా ట్రాఫిక్ రద్దీని ఎప్పటికప్పుడు కమాండ్ కంట్రోల్ నుంచి అధికారులు పరిశీలించి సిబ్బందికి సూచనలు ఇస్తూ ట్రాఫిక్ నియంత్రించారు. నగరంలో ఇబ్బడి ముబ్బడి గా పెరుగుతున్న ట్రాఫిక్ ను నియంత్రించే దిశలో సాంకేతికతను ఉపయోగించుకొని ఏ విధంగా జంక్షన్ల వద్ద ట్రాఫిక్ కంజక్షన్స్ త్వరితగతిన తగ్గించి ప్రజలకు/ వాహనదారులకు రవాణాను సులభతరం చేసేందుకు తీ సుకోవాల్సిన చర్యలపై మంగళవారం పోలీస్ కమాండ్ కంట్రోల్‌లో ట్రాఫిక్ పోలీస్ అధికారులతో నగర పోలీస్ కమిషనర్ ఎస్. వి. రాజ శేఖర బాబు సమీక్ష సమావేశం నిర్వహించి ట్రాఫిక్ అధికారులకు పోలీసు సూచన లు చే శారు. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమిషనర్ తో పాటు ట్రాఫిక్ ఏడిసి పి ఏవిఎల్ ప్రసన్నకుమార్, ఏ.సి.పిలు, ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## మచిలీపట్నం - రేపల్లె రైల్వే లైన్ సాధిస్తాం



ఎంపీపీ తుంగల సుమతి, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, టీడీపీ జిల్లా అధి కార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, జనసేన జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, పర్చూరి దుర్గాప్రసాద్, టిడిపి మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు గుడివాక శేషుబాబు, ఉపాధ్యక్షులు తుంగల నరేష్, ఎంపీటీసీ బొప్పన భాను, మోపిదేవి మండల జనసేన అధ్యక్షులు పూషడపు రత్నగోపాల్, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బచ్చు కృష్ణకుమారి, కూటమి నాయకులు గాజుల శంకరరావు, కోసూరు శివాజీ, గాజుల పోతరాజు, చెన్నగిరి సత్యనారాయణ, బచ్చు రఘునాథ్, కొల్లూరి వాసు, మొగల్ మురాద్, బచ్చు నరసింహారావు, కర్రా సుధాకర్, మేడికొండ విజయ్, మత్తి శివపార్వతి, కమ్మిలి సాయి భార్గవ, బడే సుబ్బారావు, మండలి నరేష్, వేమూరి గోవర్ధన్, పాగోలు ఎంపీటీసీ మేకా బంగారుబాబు, మంగళాపురం సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 9న నగరంలో సీ- ప్లేన్

### విజయవాడలో మొట్టమొదటిసారిగా ప్రారంభోత్సవం

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న మరో అద్భుతమైన వేడుక "సీ – ప్లేన్", విజయవాడ నగరంలో మొట్టమొదటిసారిగా నవంబర్ 9 వ తేదీ, 2024న బబ్బూరి గ్రౌండ్స్, పునమిఘాట్ వద్ద చేపడుతున్న సీ – ప్లేన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఏర్పాట్లు ఘనంగా జరగాలని అన్నారు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర. మంగళవారం ఉదయం సీ – ప్లేన్ ప్రారంభోత్సవ వేడుకకు మ్యారీటైం బోర్డ్ సీఈవో ప్రవీణ్ ఆదిత్య, సబ్ కలెక్టర్ కె. చైతన్య, ఈవెంట్ ఆర్గనైజర్ తో కలిసి బబ్బూరి గ్రౌండ్స్ పునమిఘాట్ వద్ద సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సీ – ప్లేన్ ప్రారంభోత్సవ వేడుకలకు సీటింగ్ అరేంజ్మెంట్స్, ప్రవేశ ప్రణాళిక, తాగునీటి సరఫరా, తాత్కాలిక మరుగుదొడ్లు, విజయవాడలో ప్రధాన ప్రాంతాలలో ఎల్సిడిల ద్వారా సిప్లేన్ లైవ్ ను ప్రజలు వీక్షించే అవకాశాన్ని కల్పించేలాంటి అంశాలపై అధికారులు చర్చించారు. ఈ సందర్భంగా విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగునీటి సరఫరా, తాత్కాలిక మరుగుదొడ్లు, బబ్బూరి గ్రౌండ్స్ లో కార్యక్రమానికి కావాల్సిన వసతులు తదితర అంశాలన్నీ ఎటువంటి లోపం లేకుండా జరగాలని అధికారం ఆదేశించారు. ఈ పర్యటనలో అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్స్ డాక్టర్ డి చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర రెడ్డి, జాయింట్ డైరెక్టర్ అమృత్, పి. వో (యు సి డి) ఇన్చార్జ్ డాక్టర్ లత, తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్స్ బ్యాట్మెంటన్ ఛాంపియన్షిప్-2024 వేడుకల్లో పాల్గొన్న క్రీడా శాఖ మంత్రి




**విజయవాడ, నవంబర్ 5, మేజర్ న్యూస్ :** దేశంలోనే అత్యుత్తమ క్రీడా విధానాన్ని రూపొందించామని క్రీడా సంఘాల తోడ్పాటుతో ఇటువంటి మరిన్ని క్రీడా పోటీలు నిర్వహణ జరగడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేసారు..

### దేశంలోనే అత్యుత్తమ క్రీడా విధానాన్ని రూపొందించాం : మంత్రి వెల్లడి

రాష్ట్రంలో ఇండోర్ స్టేడియాలు నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని అమరావతిలో దేశంలోని అత్యుత్తమ స్పోర్ట్స్ హబ్ నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందడుగు వేస్తున్నారని చెన్నుపాటి రామకోటయ్య మున్సిపల్ ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న కాస వడ్లమూడి మోహనకృష్ణ మెమోరియల్ ఏపీ స్టేట్ సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ అండర్ -13 క్రీడల పోటీలలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన తెలిపారు. మోహనకృష్ణ చిత్రపటానికి మంత్రి నివాళులర్పించారు. నిర్వాహకులు మంత్రి ని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ నాయుడుని ఘనంగా సన్మానించారు. క్రీడాకారులకు కూటమి ప్రభుత్వహ యాంలో అన్ని విధాలా తోడ్పాటు అందిస్తామని తెలిపారు. అనంతరం విజయవాడ ఈస్ట్ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ నాయుడు, మంత్రి రాంప్రసాద్ బ్యాడ్మింటన్ ఆడారు.

# సంసిద్ధం కావాలి






(మొదటిపేజీ తరువాయి)

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శిక్షణార్థులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలో జరుగుతున్న పారిశుద్ధ్యము, వీధి దీపాలు, మంచినీటి సరఫరా, రహదారులు, కల్వర్టులు, వంతెనలు ఏర్పాట్లు, ఆరోగ్యం, విద్య, సంక్షేమం, వ్యవసాయం తదితర కార్యక్రమాలను క్షుణ్ణంగా గమనించి ప్రజలకు ఏమేమి అవసరాలు ఉన్నాయో వాటికి సంబంధించి పక్కాగా ముసాయిదా అభివృద్ధి ప్రణాళికను తయారు చేయాల్సి ఉందన్నారు.ఒక షెడ్యూల్ ప్రకారం గ్రామ సభలు నిర్వహించి ప్రజల అవసరాలను గుర్తించాలన్నారు. ప్రతి కార్యక్రమాన్ని నాణ్యత ప్రమాణాలతో అర్థం చేసుకొని ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని సమస్యల పరిష్కారానికి ఒక దిక్సూచి లాగా పనిచేసే విధంగా రూపొందించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, 15 ఆర్థిక సంఘం నిధులు వాటి వినియోగంపై అవగాహన పెంపొందించుకుని ప్రణాళికలు తయారు చేయాలన్నారు. ఇందులో సర్పంచులు, వార్డు సభ్యులు తదితర ప్రజా ప్రతినిధులను కూడా భాగస్వాములను చేసి వారికి కూడా అవగాహన కల్పించాలన్నారు. మొవ్వ ఈవో పి ఆర్ డి శ్రీ కృష్ణ పరమాత్మ ఎంపీడీవోలు, ఈవోపీఆర్ఆర్డీలు, డి ఎల్ డి వో లు, డి ఎల్ పి ఓ లు గ్రామపంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జడ్పీ ఉపకార నిర్వహణ అధికారి ఆనందకుమార్, విజయవాడ ఎస్.ఐ.ఆర్.డి. సంయుక్త సంచాలకులు శ్రీదేవి పాల్గొన్నారు.

# వేధించే వైద్యుడు మాకొద్దు!

**విధులు బాయ్ కట్ చేస్తూ వైద్య సిబ్బంది నిరసన**

**విచారణలో డీఎం&హెచ్ఓకు ఆవేదన వ్యక్తం చేసిన వైద్య సిబ్బంది**

**డాక్టర్ వేదరాజ్‌ను దీర్ఘకాలిక సెలవులోకి వెళ్లాలని డీఎం&హెచ్ఓ ఆదేశం**



మొవ్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



మీడియాతో మాట్లాడుతున్న డీఎం&హెచ్ఓ

**మొవ్వ, నవంబర్ 5, మేజర్ న్యూస్:** వేధిస్తున్న వైద్యుడు మాకొద్దంటూ వైద్య సిబ్బంది విధులు బాయ్ కట్ చేస్తూ నిరసన తెలిపిన వైనం మండల కేంద్రమైన మొవ్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోనికి వెళితే మొవ్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిగా పనిచేస్తున్న డాక్టర్ వేద రాజ్ వైద్య సిబ్బంది పట్ల చులకన భావంతో చూడడమే కాకుండా వారి పట్ల అమర్యాదగా వ్యవహరించడంతో వైద్య సిబ్బంది మంగళవారం విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. దీంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గీతా బాయికి ఫిర్యాదు చేశారు. దీనిపై వైద్య ఆరోగ్య శాఖ అధికారి మొవ్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి బహిరంగ విచారణ చేపట్టడంతో డాక్టర్ వేద రాజ్ వికృత చేష్టలు బట్టబయలు అయ్యాయి. వైద్య సిబ్బందికి సెలవులు ఇవ్వడంలో డాక్టర్ వేదరాజ్ వ్యవహార శైలితో మనోవేదనకు గురైనట్లు సిబ్బంది జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి వివరించారు. గతంలో స్థానిక శాసనసభ్యులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి ఫిర్యాదు చేశారు. దీనిపై జిల్లా అధికారులు డాక్టర్ వేద రాజ్ ను మీ వ్యవహార శైలి మార్చుకోవాలని మందలించినప్పటికీ మార్పు రాకపోగా సిబ్బందిని వేధింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గారికి వివరించారు. డాక్టర్ వేద రాజ్ సిబ్బంది పట్ల వ్యవహరిస్తున్న తీరుకు నరకం చూస్తున్నామని సూపర్వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ వర్కర్లు ముక్తకంఠంతో విచారణలో వివరించారు. డాక్టర్ వేద రాజ్ ఉంటే విధులు నిర్వహించలేమని, మీరు నాపై స్థానిక శాసనసభ్యులకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి ఫిర్యాదు చేస్తారా అంటూ బెదిరిస్తున్నారని ఈ డాక్టర్ గారి వద్ద పనిచేయలేమని తక్షణమే బదిలీ చేయాలని విచారణ అధికారికి వివరించారు. దీనిపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గీతాబాయి మీడియాతో మాట్లాడుతూ గతంలో ఎన్నో ఫిర్యాదులు డాక్టర్ వేదరాజ్ పై వచ్చాయని అయితే ఆయన వ్యవహార శైలి లో మార్పు వస్తుందని కొంత సమయం ఇవ్వడం జరిగిందని అయినా ఆయనలో మార్పు రాకపోవడంతో ఈ పరిస్థితి వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో డాక్టర్ వేద రాజ్ మొవ్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తే సిబ్బంది ఇబ్బందులకు గురవుతారని నా విచారణలో తేలిందని కాబట్టి డాక్టర్ వేద రాజ్ ను దీర్ఘకాలిక సెలవులకు వెళ్లాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు. ఈ విచారణలో డాక్టర్ సాయికిరణ్ ఎన్ ఆర్ హెచ్ ఎం శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.



విచారణ చేస్తున్న డీఎం&హెచ్ఓ



## కలెక్టర్లతో సీసీఎల్ఏ వీడియో కాన్ఫరెన్స్



మచిలీపట్నం మేజర్ న్యూస్ : రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రధాన కమిషనర్ భూ పరిపాలన (సీసీఎల్ఏ) జయలక్ష్మి మంగళవారం జిల్లా కలెక్టర్లతో అమరావతి సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారం, ఫ్రీ హోల్డ్ భూముల వెరిఫికేషన్, వాటర్ టాక్స్ అంశాలపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ వీడియో కాన్ఫరెన్సో కలెక్టరేట్ నుండి పాల్గొన్నారు. జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసంలో వచ్చిన అర్జీలు వాటి పరిష్కారం గురించి కలెక్టర్ వీసీ లో వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించి ఏపి ప్రాంతాల్లో ఏ ఏ సమస్యలపై ఎక్కువగా అర్జీలు వస్తున్నాయో గుర్తించి, ఆయా సమస్యల పరిష్కారానికి శ్రద్ధ వహించాలని, అదేవిధంగా ఎక్కువగా రీఓపెన్ అయ్యే సమస్యలపై దృష్టి సారించాలన్నారు. ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం నిర్వహించినప్పుడు, మీసేవ ద్వారా అందించే పౌర సేవలకు సంబంధించిన సమస్యలపై ప్రత్యేక కౌంటర్ ఏర్పాటుచేసి అర్జీలు స్వీకరించాలని సిసిఎల్ఏ కలెక్టర్లకు సూచించగా, ఈ మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఆర్ఓ కు సూచించారు.డిఆర్వో ఇన్చార్జి శ్రీదేవి వీసీలో పాల్గొన్నారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి సహకరించండి మహిళా సమాఖ్య వినతి



చల్లపల్లి మేజర్ న్యూస్ : మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్లో ఆమోదానికి సహకరించాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మల్లుపెద్ది రత్న కుమారి బందరు పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలసౌరికి విన్నవించారు. మంగళవారం చల్లపల్లిలో ఎంపీని కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లకు సంబంధించి 1996 అప్పటి యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిందని, సీపీఐ పార్లమెంట్ సభ్యులు గీత ముఖర్జీ నేతృత్వంలో జాయింట్ పార్లమెంటరీ కమిటీ అధ్యయనం చేసి ఏడు సిఫారసులను చేసిందన్నారు. దాదాపు 30 సంవత్సరాలు అవుతున్న ఇంత వరకు బిల్లు ఆమోదం పొందలేని పరిస్థితుల్లో ప్రభుత్వాలు ఉన్నాయని ఆవేదన వెలిబుచ్చారు. బీజేపీ ప్రభుత్వం మొదటిసారి ఎన్నికల హామీలో గెలిస్తే వెంటనే మహిళా లు బిల్లు ఆమోదిస్తామని మాట ఇచ్చారని గుర్తు చేసారు. అధికారం చేపట్టినాకా హామీ అమలు చేయడంలో బిజెపి ప్రభుత్వం తీవ్ర వైఫల్యం చెందిందన్నారు. నవంబర్లో జరిగే పార్లమెంట్ సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదించే విధంగా సహకరించాలని బాలసౌరిని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రంలో మహిళా సమాఖ్య నాయకులు హనుమానుల రాణి కుమారి, అట్లూరి స్వరూప, నాగేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యమ్మ అమ్మవారి ఆలయ హుండీ లెక్కింపు

నందిగామ, నవంబర్ 5, మేజర్ న్యూస్: మండలం అంబర్పేట గ్రామంలో వేంచేసిన శ్రీ సత్యమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో 7తేదీ గురువారం హుండీ కానుకల లెక్కింపు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో గెల్లి హరి గోపీనాథ్ బాబు తెలిపారు.దేవాదాయ శాఖ నిబంధనలు కనుగుణంగా ఉదయం 10 గంటలకు జరిగే హుండీ కానుకల లెక్కింపులో ఆసక్తి గల భక్తులు పాల్గొనవచ్చునని ఈవో తెలిపాడు.ఉదయం 9 గంటలకు గంటలకు సత్యమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో కొబ్బరికాయలు నిమ్మకాయలు పూజా సామాగ్రి వగైరా, భక్తులు అమ్మవారికి సమర్పించిన చీరలు జాకెట్లు అమ్ముకునే హక్కుకు టెండర్ కం బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు ఈవో హరి గోపీనాథ్ బాబు తెలిపారు, ఆసక్తి గలవారు వేలంలో పాల్గొనాలని కోరారు.

# పేదల ముఖాలపై చిరునవ్వులు చిందించడమే కూటమి లక్ష్యం





పామర్రు నవంబర్ 5 మేజర్ న్యూస్ : వివిధ అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయాన్ని అందిస్తూ తమ కూటమి ప్రభుత్వం వారి ముఖాలపై చిరునవ్వులు కురిపిస్తోందని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. మంగళవారం పామర్రు లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పామర్రు మండలంలో నూతనంగా మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా మాట్లాడుతూ పేదల ముఖంపై ఎల్లప్పుడూ చిరునవ్వు ఉండాలని కోరుకునే తమ కూటమి ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందులతో సతమతమవుతున్న పేదలకు ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. గత నాలుగు నెలల కాలంలో రెండు విడతలుగా దాదాపు 40 లక్షల రూపాయలను పామర్రు నియోజకవర్గంలోని పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సాయం అందించామన్నారు. అందుకే తమ ప్రభుత్వం మంచి ప్రభుత్వమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎల్లప్పుడు బడుగు బలహీన వర్గాల ఆర్థిక ప్రయోజనాలను కాపాడేందుకు ఆలోచిస్తున్నారని అందుకు అనుగుణంగానే ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి దరఖాస్తు చేసిన వెంటనే ఆర్థిక సహాయం అందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పామర్రు మండలంలోని 9 మంది లబ్ధిదారులకు 4,85,310 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే కుమార్ రాజా అందజేశారు. పామర్రుకు చెందిన యార్లగడ్డ లిఖితకు రూ.30,000, తోట శ్రీహరికి రూ.25,000లు, పూడి అప్పారావుకు రూ.2,01,175లు, శ్రీపతి ప్రశాంతి కి రూ.40,442 లు, తాడిపత్రి సత్య శేషారత్నంకు రూ.20 వేలు, కురుమద్దాలికి చెందిన మద్దాలి శేఖర్ కు రూ.35,000 లు, రాపర్లకు చెందిన కొడాలి సురేంద్రబాబుకు రూ.24,629లు, కూర్మాపురం కు చెందిన కూరపాటి వెంకటేశ్వరరావు కు రూ.32,100లు, పెద్దమద్దాలికి చెందిన సజ్జా తులసమ్మకు రూ.76,964 రూపాయల వంతున మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కుమార్ రాజా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్ కుమార్, తెలుగు యువత నాయకుడు కేదరాశిపల్లి శ్రీను, ఆ పార్టీ నాయకులు జన్ను శోభన్ బాబు, వీరంకి వెంకటేశ్వరరావు, దారి పూర్ణ ప్రసాద్, కొసరాజు వెంకటేశ్వరరావు, చాట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై రాజుని సన్మానించిన సీపీఐ నాయకులు



జగ్గయ్యపేట, నవంబర్ 5 మేజర్ న్యూస్ : ఇటీవల జగ్గయ్యపేట పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్ స్పెక్టర్ – 1 గా పదవి బాధ్యతలు చేపట్టిన జి. రాజుని భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) నాయకులు మంగళవారం పోలీస్ స్టేషన్లో మర్యాద పూర్వకంగా కలిసి దుశాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలని కోరారు.ఇటీవల కాలంలో పట్టణంలో మహిళలపై,విద్యార్థినులపై పోకిరిల వేధింపులు ఎక్కువయ్యాయని వాటిని నిర్మూలించేలా చర్యలు చేపట్టాలని కోరారు. విజయవాడ రోడ్డు,కోదాడ రోడ్డు లలో రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలు ఎక్కువయ్యాయని వీటి కారణంగా ట్రాఫిక్ కి పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయని మున్సిపల్ సిబ్బందితో కలిసి ఆక్రమణలు తొలగించాల్సిందిగా కోరారు. యువకులు బైకులపై విచ్చల విడిగా తిరుగుతూ ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని, సైలెన్సర్లు తీసివేసి ఒకే బైకు పై ముగ్గురు నలుగురు తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఇట్టి చర్యలను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని ఎస్సైని కోరారు. పట్టణంలో నెలకొని ఉన్న సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్క రించేందుకు కృషి చేస్తానని నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై రాజు వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు అంబోజీ శివాజీ, జూనెబోయిన శ్రీనివాసరావు,మా శెట్టి రమేష్ బాబు అసదుల్లా, షేక్ జానీ, మెటికల శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.



## ముస్లిం స్మశాన వాటిక అభివృద్ధి పనులకు శ్రీకారం

చల్లపల్లి మేజర్ న్యూస్ : చల్లపల్లి పెద్ద మస్జిద్ ఎదుట ముస్లిం స్మశాన వాటిక అభివృద్ధి పనులకు మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి శ్రీకారం చుట్టారు. మంగళవారం ముస్లిం స్మశాన వాటికలో ఎంపీ లాడ్స్ నిధులు రూ.15 లక్షలతో బహుళ ప్రయోజిత సామాజిక భవనం నిర్మాణానికి ఎంపీ బాలశౌరి, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, నియోజవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ భూమి పూజ చేశారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిలకలపూడి పాపారావు, పంచాయతీ రాజ్ డీఈఈ పగడాల సురేష్ బాబు, ఎంపీపీ కోట విజయ రాధిక, వైస్ ఎంపీపీ, టీడీపీ మండల అధ్యక్షులు మోర్ల రాంబాబు, జడ్పీటీసీ రాజులపాటి కళ్యాణి, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఎంపీటీసీ పైడిపాముల స్వప్న, జనసేన పార్టీ మండల అధ్యక్షులు చోడగం విమల్ కృష్ణ, మస్జిద్ కమిటీ అధ్యక్షులు షేక్ నసీంఫోరీ, మాజీ వైస్ ఎంపీపీ బోలెం నాగమణి, సీనియర్ నాయకులు కోనేరు బలరాం, నిడమానూరు దిలీప్ కుమార్, షేక్ సిలార్, రావి చిట్టి, మోర్ల శివ, ఉస్మాన్ షరీఫ్, పెద్ద సంఖ్యలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులను మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

# ఆశా వర్కర్‌ను వేధిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

నందిగామ, నవంబర్ 5, మేజర్ న్యూస్ : మండలంలోని లింగాలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మధ్యాహ్నం ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో లింగాలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎ.కమల మాట్లాడుతూ లింగాలపాడు పీహెచ్సీ పరిధిలో అంబారుపేట వెల్నెస్ సెంటర్లో వనజ నాగమణి అనే ఆశ వర్కర్లు గత 16 సంవత్సరాలుగా పనిచేస్తున్నారని ఐదు సంవత్సరాల నుండి అంబారుపేట ఏఎన్ఎం ఎస్ విజయ్ కుమారి ఆశా వర్కర్లను వేధిస్తున్నారని ఆమె ఆరోపించారు. ఈ సమస్యపై అనేకసార్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ దృష్టికి జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లారని అయినా సమస్య పరిష్కారం కాలేదని కంతతూర్పు చర్యగా ప్రాథమిక విచారణ జరిపి చేతులు దులుపుకోవడం సరైనది కాదన్నారు. ఇప్పటికైనా కమిటీ వెంటనే ఎంక్వైరీ కమిటీ ఏర్పాటు చేసి పూర్తి విచారణ జరిపి సంబంధిత ఏఎన్ఎంపై చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. లేనిపక్షంలో అక్టోబర్ 18 వ తేదీ తర్వాత ఏ రోజు నిండు అయినా లింగాలపాడు పీహెచ్సీ పరిధిలోని ఆశలు తమ విధులను బహిష్కరించి ఆందోళన చేస్తారని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన రాతపూర్వక హామీల్లో భాగంగా ఆశ వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలని. రిటైర్మెంట్ బెనిఫిట్స్ మెడికల్ మేటర్నిటీ సెలవులు సాధారణ సెలవులు రికార్డులు




నాణ్యమైన ఫోన్లు సిములు ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలన్నారు. వయోపరిమితి పెంచాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం. నవంబర్ 18 వ తారీఖున రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ ధర్నా కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆశ వర్కర్లు పాల్గొని జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కటారపు గోపాల్, సిఐటియు నాయకులు కరి వెంకటేశ్వరరావు ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు వనజ, తిరుమల దేవి, నాగమణి,కవిత, తదితరులు పాల్గొన్నారు.

# శానిటేషన్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి



## సీఐటీయూ మండల కార్యదర్శి సిహెచ్.సుధాకర్

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రం సిహెచ్‌సిలో పనిచేస్తున్న కార్మికుల పరిష్కరించాలని ప్రభుత్వ హాస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ జయప్రకాష్ కి సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్స్ పనిభారంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రస్తుతం 9 మంది ఉన్నారని హాస్పటల్ విస్తీర్ణం, నూతన భవనాల నిర్మాణం జరిగిన తర్వాత శానిటేషన్ వర్కర్లకు పని భారం ఎక్కువైందని, ప్రస్తుతం సిహెచ్సి లో పనిచేసేందుకు సుమారు 15 మందికి పైగా సిబ్బంది అవసరం ఉంది కానీ 9 మందితో పనిని చేపిస్తున్నారు, తక్షణమే ఖాళీగా ఉన్న 6 శానిటేషన్ వర్కర్స్‌ని నియమించాలి, 2022నుండి వర్కర్స్‌కు కాంట్రాక్టర్ పిఎఫ్ జమ చేయడం లేదని, ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న పీఎఫ్‌ను తక్షణమే జమ చేయాలని డిమాండ్ చేశారు. మిషన్పై డాక్టర్ కాంట్రాక్టర్‌తో మాట్లాడిన కాంట్రాక్టర్ సరైన రీతులో సమాధానం చెప్పకపోవడం దుర దృష్టకరమని, నెల వర్కర్స్‌కి సంబంధించిన జీతభత్యాల వివరాలు స్థానిక సూపరిండెంట్ కి ఇవ్వవలసిన అవసరం ఉందని తెలిపారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వీడి తక్షణమే పిఎఫ్ కార్మికులకు జమ చేయాలని డిమాండ్ చేశారు. వీక్లీ ఆఫ్ సెలవులు 4 అమలు చేయాలి, కనీస వేతనం 20 వేలు ఇవ్వాలి,ఈఎస్ఐ హాస్పటల్ కి వైద్యం కోసం వెళ్తే చూడటం లేదు ఈఎస్ఐ వైద్య సౌకర్యం అమలయ్యేలా చూడాలని, కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హాస్పిటల్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు గంటా శ్రీనివాసరావు, వి రూతమ్మ, వి రమేష్, సిహెచ్ పెద్ద తిరుపతమ్మ, కె శర్మ, టి మేరీ, సిహెచ్ అనసూయమ్మ,పి రామయ్య, పి తెరెజమ్మ, పాల్గొన్నారు.

## పట్టభద్రుల సమస్యలపై పట్టు సడలకుండా పనిచేస్తాను..

### ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి లగడపాటి వేణుగోపాల్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గత పాలక ప్రభుత్వాలు శాసనమండలిగా ఎన్నికైన ఎమ్మెల్సీలు పట్టభద్రుల సమస్యలను పట్టించుకోకపోవడం బాధాకరమని కృష్ణా గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న లగడపాటి వేణుగోపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. మార్చి 2025 నా జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా మచిలీపట్నంలో విస్తృత పర్యటన చేశారు. ప్రచార పర్యటనలో ఎక్కడికి వెళ్ళినా కూడా అపూర్వ ఆదరణ లభించింది. ఈ సందర్భంగా లగడపాటి వేణుగోపాల్ పది అంశాలతో కూడిన దశ దిశ లక్ష్యాలతో మేనిఫెస్టోను ఓటర్లకు అందజేయడంతో అందరూ కూడా స్వాగతిస్తున్నారు. మచిలీపట్నం పురపాలక సంఘం వ్యాప్తంగా అన్ని కళాశాలలో అలాగే ఎల్ఐసి ప్రధాన కార్యాలయం సందర్శించి సంపూర్ణ మద్దతు ప్రకటించాల్సిందిగా వేణుగోపాల్ కోరారు. కాగా ఇప్పటివరకు ఉమ్మడి జిల్లాలలోని 33 నియోజకవర్గాల్లో 27 నియోజకవర్గాలు పర్యటించినట్లు వేణుగోపాల్ తెలిపారు. ఓటర్ల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందని ఈ సందర్భంగాతెలియజేశారు. నన్ను ఆదరించండి ఆశీర్వదించండి పట్టభద్రుల సమస్యలపై అంకిత భావంతో పనిచేసి సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాల లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యాపక సంఘ నాయకులు వారికి మద్దతు ప్రకటించారు.

## విద్యార్థులకు చదువుతో పాటు ఆటలు కూడా ముఖ్యమే

### సింధూర అమరనేని



**నందిగామ, నవంబర్ 5, మేజర్ న్యూస్:** వీరులపాడు మండలం పొన్నవరం గ్రామంలోని ఏకత్వ పబ్లిక్ పాఠశాల విద్యార్థి మాధవ మోక్షిత్ గుప్తా రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అడపా నాగ సూర్య వచ్చి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె సోమవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ సింధూర అమరనేని మోక్షిత్వానికి పుష్పగుచ్ఛమిచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సింధూర మాట్లాడుతూ విద్యార్థి సమగ్ర అభివృద్ధికి చదువుతోపాటు ఆటలు కూడా చాలా అవసరమైనవి అని అన్నారు. ఈ సందర్భంగా స్కేటింగ్ శిక్షకులు చందు ని పాఠశాల యాజమాన్యం, పాఠశాలలోని ఉపాధ్యాయ బృందం, అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ విద్య విభాగాధిపతి విజయ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆదిత్య డిగ్రీ కాలేజ్ విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, రహదారి ప్రమాదాలపై అవగాహన



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మంగళవారం మచిలీపట్నం లోని ఆదిత్య డిగ్రీ కాలేజ్‌లో జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు ఆదేశాల మేరకు ట్రాఫిక్ నియమాలు, రహదారి ప్రమాదాలు నివారణ, హెల్మెట్ ధరించడం ఎంత ముఖ్యమో తెలుపుతూ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శివ కుమార్ రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు విలువైన సమాచారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బందరు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ట్రాఫిక్ నియమాలను పాటించడం వల్లే మనం రోడ్డు ప్రమాదాలను తగ్గించగలుగుతామని, ప్రతి వాహనదారుడు హెల్మెట్ లేదా సీటుబెల్ట్ వంటి భద్రతా పరికరాలు తప్పనిసరిగా ఉపయోగించాలని, ట్రాఫిక్ నియమాలను విస్మరిస్తే జరిగే ప్రమాదాలు, వాటి వల్ల కలిగే అనర్థాల గురించి స్పష్టంగా వివరించారు.ఈ అవగాహన కార్యక్రమంలో ముఖ్యంగా రోడ్డు భద్రత నియమాలు, వాటి పాటించడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి, రహదారి ప్రమాదాలు ఎలా జరుగుతాయో, వాటి నివారణ చర్యలు, హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాలు ఎలా రక్షించబడతాయో ఉదాహరణలతో వివరించడం జరిగింది.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కలిగించడం, అనవసర ప్రమాదాలను నివారించడం ప్రధాన లక్ష్యం. ట్రాఫిక్ నియమాలు పాటించడం వల్ల సమాజంలో మంచి మార్పు తీసుకురావచ్చని బందరు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఏవి శివ కుమార్ తెలియజేశారు.

## భక్తి శ్రద్ధలతో నాగులచవితి



**చల్లపల్లిమేజర్ న్యూస్ :** నాగులచవితి పర్వదినాన్ని మంగళవారం ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. చల్లపల్లి ఆరవ నెంబరు కాలువ గట్టున ఉన్న నాగపుట్టలో భక్తులు పాలుపోశారు. నాదెళ్లవారిపాలెం, పాతమాజేరు, యార్లగడ్డ తదితర గ్రామాల్లోని నాగపుట్టల్లో భక్తులు పాలుపోసి పూజలు చేశారు. నాగేంద్రస్వామికి పూజలు చేసి పుట్టలో పాలుపోసేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివెళ్లారు.

## తెలుగు యువత అధ్యక్షులు లంకా లితీష్‌ని అభినందించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువత విభాగం అధ్యక్షులు లంకా లితీష్ సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమంటూ మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ప్రత్యేకంగా అభినందించారు. మైలవరంలో చిరు వ్యాపారులకు లంకా లితీష్ సౌజన్యంతో తోపుడుబండ్లను శాసనసభ్యులు కృష్ణప్రసాదు ప్రత్యేకంగా అందజేశారు. ఆపదలో ఉన్న పేదలను గుర్తించి వారిని ఆర్థికంగా ఆదుకుంటున్న లితీష్ ఇతర నాయకులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.

## టీడీపీ సభ్యత్వంతో సమాజంలో ఒక గౌరవం, గుర్తింపు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మంగళవారం మచిలీపట్నం మండలం కానూరు పంచాయితీలో 9వ రోజు టీడీపీ సభ్యత్వ నమోదు ప్రక్రియలో కృష్ణ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ గోపు సత్య నారాయణ, క్లస్టర్ ఇన్చార్జి లంకె శేషగిరి రావు,యూనిట్ ఇంచార్జి మీనావల్లి నాగేశ్వర రావు పాల్గొన్నారు. గోపు సత్యనారాయణ మాట్లాడుతూ గతంలో 2 లక్షలు ఉన్న భీమాని ప్రస్తుతం 5లక్షలు చేయడం చాలా అభినందనీయం అని కొనియాడారు. మరణం జరిగిన వెంటనే 10 వేలు మట్టికార్చుల నిమిత్తం వెంటనే అందజేస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం రుసుము ఒక రూపాయి నుంచి ఆరంభమై నేడు రూ.100లకు చేరిందన్నారు. టీడీపీ మెంబర్ షిప్ తీసుకోవడం సమాజంలో ఒక గౌరవం, గుర్తింపుగా మారిందన్నారు. సదరు కార్యక్రమం లో బొమ్మిడి ఏడుకొండలు, పీత రాము మోపిదేవి కృష్ణ, దివి మహేష్,చిటికినేటి అయ్యప్ప,బొలిశెట్టి నాని, గోపు వెంకట రమణ,వంక కాశీ,కొక్కిలిగడ్డ ప్రభుదాస్,వీర చిన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి కమ్మ వారి ఐక్య సేవా సమితి ఆర్థిక చేయూత



**హనుమాన్ జంక్షన్, నవంబర్ 5, మేజర్ న్యూస్ :** హనుమాన్ జంక్షన్‌కు చెందిన కమ్మవారి ఐక్య సేవా సమితి ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం కండ్రిక కు చెందిన బోయపాటి రమణమ్మ, పరుచూరి సాంబశివరావు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నారు. మంగళవారం పరుచూరి సాంబశివరావుకు 20336 రూపాయలు, బోయపాటి రమణమ్మకు 10336 రూపాయలు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భముగా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పరుచూరి రామకృష్ణ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా సమితి ద్వారా నిరుపేదలకు విద్య వైద్యం, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, నిత్యవసర వస్తువులు, కూరగాయలు, మందులు, వృద్ధులకు నూతన వస్త్రాలు, అన్నార్థులకు అన్న ప్రసాదం, పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమితి కార్యవర్గ సభ్యులు పరుచూరి ప్రసాద్, సూర్యదేవర రాధా, కొడాలి స్వాతి, పెమ్మసాని నాగలక్ష్మి, నెల్లూరి పుష్పావతి, కాట్రగడ్డ కృష్ణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## 18వ పడి చేస్తున్న గురుస్వామికి సత్కారం



**పామర్రు నవంబర్ 5 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజకవర్గం పరిధిలోని తోట్లవల్లూరు మండలం కనకవల్లి గ్రామంలో వీరంకి పరుశురామ్ గురుస్వామి 18వ సంవత్సరం శబరిమల యాత్ర మహోత్సవ సందర్భం గా ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తోట్లవల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరామ్, పలువురు మండల నాయకులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరుశురాం గురుస్వామిని శివరాం శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో కూడా ఆయన పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేయించుకోవాలని, కొల్లూరి వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. మంగళవారం అవనిగడ్డ తహసిల్దార్ కార్యాలయం సెంటర్లో టీడీపీ జనసేన బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ ఓట్ల నమోదు కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఓటు నమోదు దరఖాస్తును టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావుకు అందించారు. ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గానికి కూటమి బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేస్తున్న తెనాలి మాజీ ఎమ్మెల్యే, సీనియర్ నాయకులు, రాష్ట్ర మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ (రాజా) గెలుపు కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజా ఘనవిజయం ఖాయమని కొల్లూరి వెంకటేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో బండే కనకదుర్గ, బచ్చు కృష్ణకుమారి, పూనప రెడ్డి చంద్రశేఖర్, తుంగల రంగాజీ, భోగిరెడ్డి బుజ్జి, కొల్లూరి ఇమ్మానుయేల్, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు,

## నాగ దేవతలను ఆరాధిస్తే సకల శుభాలు కలుగుతాయి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగ దేవతలను ఆరాధిస్తే కాలసర్ప, నాగదోష, గర్భ దోషాలు, నవగ్రహ, కుజగ్రహ దోషాలు తొలగిపోతాయని ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు పేర్కొన్నారు. ఉద్యోగం, వ్యాపారం, వివాహం కానివారికి, సంతానం లేనివారికి సకల శుభాలు కలుగుతాయని, రాని బాకీలు వసూలవుతాయని ఎస్.ఎస్.ఆర్. వివరించారు. హైదరాబాదు నగరంలోని నిజాంపేట్ శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారితో పాటు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగ దేవతలను పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. నాగదేవతలకు పాలుపోసి ఘనంగా పూజలు నిర్వహించారు. నేడు నాగుల చవితి పండుగ సందర్భంగా ఆలయం భక్తులతో పోటెత్తింది. పాల్వంచ రిటైర్డ్ పోలీసు సూపరింటెండెంట్ గూడూరి సత్యనారాయణ మూర్తి, జీడిమెట్ల సవిత్రో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ అధినేత, ప్రముఖ ఆధ్యాత్మిక సేవకులు పామర్తి చంద్ర శేఖర్ ఆజాద్, సౌజన్య దంపతులు, వాకాడ కెమికల్స్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ అధినేత వాకాడ రామ్ కుమార్, ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు సతీమణి జానకీ లక్ష్మి, ఐ.ఎ.ఎస్. టాపర్ ఆంధ్ర ప్రదేశ్ అదనపు ప్రిన్సిపాల్ సెక్రటరీ, ప్రస్తుత సెంట్రల్ సర్వీసెస్ రేవు ముత్యాల రాజు సోదరి కొండా నందిత, నర్మద, గుత్తికొండ లక్ష్మీ తదితరులు వున్నారు.



# నాగుల చవితికి పోటెత్తిన భక్తులు



**మోపిదేవి మేజర్ న్యూస్ :** శ్రీ వల్లి దేవ సేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి ఆలయంలో నాగుల చవితి పర్వదినం పురస్కరించుకుని మోపిదేవిలో భక్తులు పోటెత్తారు. వ మంగళవారం నాగుల చవితి పర్వదినం సందర్భంగా తెల్లవారుజాము 2.30గంటలకు అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ దంపతులు విచ్చేయగా, ఆలయ ఈవో దాసరి శ్రీరామవర ప్రసాదరావు ఆధ్వర్యంలో అర్చక బృందం పూర్ణకుంభంతో వేదమంత్రాలతో స్వాగతం పలికారు. నాగపుట్ట వద్ద ప్రత్యేక పూజలు చేసి పుట్టలో పాలుపోసి నాగుల చవితి వేడుకలను ప్రారంభించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని విశేష పూజలు చేయగా, శేషవస్త్రాలతో అర్చక బృందం ఎమ్మెల్యే దంపతులను సత్కరించారు. ఆలయ ఈవో స్వామివారి చిత్రపటం, ప్రసాదాలు బుద్ధప్రసాద్ దంపతులకు అందజేశారు. తెల్లవారుజాము 3 గంటల నుంచి భక్తులకు స్వామివారి దర్శనం కల్పించగా, పలు ప్రాంతాల నుంచి అదిక సంఖ్యలో విచ్చేసిన భక్తులు పుట్టలో పాలుపోసేందుకు బారులు తీరారు. ఆలయ ప్రాంగణం నుంచి ప్రధాన జాతీయ రహదారిపై కిలోమీటర్ మేర భక్తులు బారులు తీరారు. నాగుల చవితి పర్వదినం రోజున పుట్టలో పాలుపోసి ముడ పులు కడితే కోర్కెలు సిద్ధిస్తాయని భక్తులు ప్రగాఢ విశ్వాసంగా భావిస్తారు. పుట్టలో పాలుపోసి స్వామివారిని దర్శించుకుని నాగపల్లి వృక్షం వద్ద ముడ పులు కట్టారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దేవస్థానం ఆధ్వర్యంలో ఉచితంగా పులిహొర, మంచినీరు, పాలు స్వచ్ఛంద సంస్థసేవకులచే పంపిణీ చేశారు. దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాటు చేసిన అన్నసమారాధన ఆలయ కార్యనిర్వహణాధికారి దాసరి శ్రీరామవరప్రసాదరావు ప్రారంభించారు. అవనిగడ్డ డిఎస్పీ మురళీధర్ చల్లపల్లి సీఐ ఈశ్వరరావు ఆధ్వర్యంలో 130 మంది పోలీసు సిబ్బందిచే భక్తులకు ఏ విధమైన ఇబ్బంది కలుగకుండా ప్రత్యేకమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు. సుబ్బారాయుడిని దర్శించుకున్న ప్రముఖులు మోపిదేవిలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారిని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, రాజ్యసభ మాజీ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు, కనకమేడల రవీంద్ర కుమార్లు వేర్వేరుగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చక బృందం వారికి స్వాగతం పలికారు. నాగపుట్టలో పాలుపోసి స్వామివారిని దర్శించుకుని విశేష పూజలు చేశారు. అర్చక బృందం వేదమంత్రాలతో ఆశీర్వచనం పలికి శేషవస్త్రాలతో వారిని సత్కరించారు. ఆలయ ఈవో దాసరి శ్రీరామవరప్రసాదరావు స్వామివారి చిత్రపటం ప్రసాదాలు వారికి అందజేశారు.



## కూటమి నాయకుల చర్యలతో ప్రజాప్రతినిధుల హక్కులకు భంగం



**పామర్రు 5 మేజర్ న్యూస్ :** పామర్రు లోని వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయములో పెదపారుపూడి మండలానికి చెందిన ఎంపిటిసి సభ్యులు గ్రామ సర్పంచులలతో పామర్రు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల పరిషత్, గ్రామపంచాయతీల మీద సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోను, పంచాయతీలలో ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులకు రాజ్యాంగపరంగా కొన్ని హక్కులు కల్పించబడ్డాయన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వ శాసనసభ్యులు, వారి నాయకుల చర్యలు, ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధుల హక్కులకు భంగం కలిగేలా వారిని అగౌరవపరిచేలా ఉన్నాయని విమర్శించారు. అధికారం అండతో ఎంపీటీసీలు సర్పంచులకు కేటాయించిన నిధులను వారి ప్రమేయం లేకుండానే ఇష్టారాజ్యంగా కేటాయింపులు చేస్తున్నారని ఆరోపించారు. గ్రామాలలో, మండలాలలో ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులకు వారికి అధికారికముగా దక్కవలసిన గౌరవాన్ని దక్కనీయకుండా అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రాధాన్యమిచ్చి ప్రజా ప్రతినిధులను కించపరుస్తున్నారని ఇటువంటి ప్రవర్తన ప్రజాస్వామ్యానికి మంచి పద్ధతి కాదని సరిచేసుకోమని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఇటువంటివి మళ్లీ జరిగితే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రజా ప్రతినిధులకు అండగా ఉంటామని అనిల్ కుమార్ హెచ్చరించారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ఎదగాలి





**పామర్రు నవంబర్ 5 మేజర్ న్యూస్ :** విద్యార్థులు తమ తమ లక్ష్యాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా సూచించారు. పామర్రు మండలం అడ్డాడలో గల శ్రీ అరబిందో విజ్ఞాన్ జ్యోతి స్కూల్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు గురువులను పూజించడం, తల్లిదండ్రుల పట్ల ప్రేమాభిమానాలు కలిగి ఉండటం ప్రధానమని పేర్కొన్నారు. అలా ఉన్నప్పుడే విద్యార్థులలో మానసిక శక్తి పెరిగి అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుకోగలుగుతారని పేర్కొన్నారు. కేవలం పాఠ్యాంశాలను భట్టి పట్టడం కాకుండా సృజనాత్మకతతో కూడిన విద్యను నేర్చుకోవడం ద్వారా ఉన్నత స్థితికి ఎదగగలుగుతారని పేర్కొన్నారు. రానున్న కాలంలో విద్యార్థులు ప్రతి విషయంలోనూ స్వశక్తితో ఉండాల్సిన అవసరం ఉంటుందని కాబట్టి బావి భారత పౌరులుగా ఎదిగే ప్రస్తుత విద్యార్థులు అందుకు అనుగుణంగా తమ ప్రయత్నాలను సఫలీకృతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ముందుగా రాజు వేగ్నేశ ఫౌండేషన్ సహకారంతో విజయవాడ జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూడున్నర లక్ష రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన ఆర్ వో ప్లాంట్ ను 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంక దినకర్‌తో కలిసి ఎమ్మెల్యే కుమార్ రాజా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జయప్రద ఫౌండేషన్ సీఈవో చెరుకూరి చాముండేశ్వరి, చైర్మన్ తొండెపు గౌతమిసరోజ, జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్, పాఠశాల ప్రిన్సిపాల్ రమణమూర్తి, పి సూర్యనారాయణమూర్తి, విద్యా భారతి ఉపాధ్యక్షుడు వెలగపూడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నటి కస్తూరి తెలుగుజాతికి క్షమాపణలు చెప్పాలి

## ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ డిమాండ్




**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** తమిళ నటి, బీజేపీ నాయకురాలు కస్తూరి తెలుగు జాతికి తక్షణమే క్షమాపణలు చెప్పాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలుగువారు తమిళనాడులోని అంతఃపుర మహిళలకు సేవ చేయడానికి వచ్చారని కస్తూరి చేసిన వ్యాఖ్యలు తెలుగుజాతికి తీవ్ర అవమానకరం అన్నారు. తమిళనాడును ఏలిన వారు తెలుగువారని తెలిపారు. రాణి మంగమ్మ మధురను పరిపాలించారని, విజయనగర సామ్రాజ్యంలో శ్రీ కృష్ణదేవరాయల పాలన కింద నేటి ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ ఉండేవన్నారు. ఆయా ప్రాంతాలు తెలుగు ప్రాధాన్యత కలిగిన ప్రాంతాలు కాబట్టే రాయలవారు రాజభాషగా తెలుగును అమలు చేశారని గుర్తు చేశారు. అనంతరం మధుర, తంజావూరు, పుదుకోట ప్రాంతాలను నాయక రాజులు పరిపాలించి తెలుగును పరిపాలన భాషగా అమలు చేశారని గుర్తు చేశారు. శాతవాహన సామ్రాజ్యం గౌతమీపుత్ర శాతకర్ణి పరిపాలనలోనూ తెలుగు వారి పరిపాలనలోనే ఉందన్నారు. తెలుగువారు తమిళనాడును పరిపాలించారు గాని అక్కడి అంతఃపుర మహిళలకు సేవ చేయ దానికి వెళ్ళలేదని నటి కస్తూరి గ్రహించాలన్నారు. చరిత్ర తెలియకుండా మాట్లాడవద్దని సూచిం చారు. మద్రాసు ప్రెసిడెన్సీలోను తొలి ప్రధానిగా ఒమందూరు రామస్వామి, మద్రాసు సంయుక్త రాష్ట్రాలకు ముఖ్యమంత్రులుగా కుమారరాజా, బొబ్బిలి రాజా, మునిస్వామి నాయుడు పరిపాలిం చారన్నారు. ఏపీ తమిళనాడు విడిపోయే వరకు అత్యధిక కాలం తెలుగు వారే పరిపాలించారనే విషయం ఆమెకు తెలియదా అన్నారు. తెలుగు జాతి గురించి ఆమె వ్యాఖ్యలు అత్యంత అవమానకరంగా ఉన్నాయన్నారు. నేటి చెన్నై మహానగరమైన నాటి చెన్నపట్నం నిర్మించింది ఒక తెలుగువాడని తెలుసుకోవాలన్నారు. మద్రాసు నగరంలో స్వాతంత్ర ఉద్యమంలో తెలుగువారైన టంగుటూరి ప్రకాశం పంతులు, కాశీనాధుని నాగేశ్వరరావు, దుర్గాబాయి దేశ్ ముఖ్ ప్రధాన పాత్ర పోషించారనే విషయం తెలుసుకోవాలన్నారు. తెలుగువారు తమిళనాడు ప్రాంత పరిపాలకులుగా ఆ ప్రాంత అభివృద్ధికి దోహదపడితే నేడు ఆమె తెలుగువారిని అవమానకరంగా మాట్లాడిన తీరును ప్రతి తెలుగు వారు ఖండించాలన్నారు. తమిళ నటి, బీజేపీ నాయకురాలు కస్తూరి తక్షణమే తెలుగుజాతికి బహిరంగ క్షమాపణలు చెప్పాలని బుద్ధప్రసాద్ సందర్భంగా డిమాండ్ చేశారు.

# జిల్లాలో రహదారుల గుంతలు పూడ్చే పనులు వేగవంతం చేయాలి





## పనుల నాణ్యతలో రాజీ పడవద్దు

## జిల్లా కలెక్టర్ డి కే బాలాజీ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో గుంతలు లేని రహదారుల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ మంగళవారం కలెక్టరేట్లో ఆర్ అండ్ బి అధికారులు, గుత్తేదారులతో సమావేశం నిర్వహించి జిల్లాలో రహదారుల గుంతలు పూడ్చే కార్యక్రమం గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రహదారుల గుంతలు పూడ్చే కార్యక్రమం వేగవంతం చేయాలని, పనులు సత్వరమే పూర్తి చేయాలని అన్నారు. పనులు చేసిన గుత్తేదారులకు బిల్లులు త్వరగా వచ్చేలా కృషి చేస్తామన్నారు. అధికారులు కూడా గుత్తేదారుల బిల్లులు ఆపవద్దని సూచించారు. గుత్తేదారులకు బిల్లులు చెల్లింపుల్లో సి ఎఫ్ ఎం ఎస్ సమస్యలు వస్తే వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. బిల్లుల కోసం కాంట్రాక్టర్లను అధికారుల చుట్టూ తిప్పుకోవద్దని, పనులకు సంబంధించిన అగ్రిమెంట్ నిబంధనల మేరకు నాణ్యతగా పనులు చేయాలని, పనుల నాణ్యతలో రాజీ పడవద్దని కలెక్టర్ సూచించారు. జిల్లా ఆర్ అండ్ బి అధికారి ఎస్ లోకేష్ డీఈలు ఎస్. సంగీత, డి. బలరాం, ఎం. రమేష్, పలువురు గుత్తేదారులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ప్రభుత్వం



**జగ్గయ్యపేట,నవంబర్ 5, మేజర్ న్యూస్ :** పట్టణంలో ఆర్టీసీ కాలనీకు చెందిన కొత్తా నాగరాజు కుమారుడు కొత్తా భవదీప్ వరదల సమయంలో వైరస్ కారణంగా కాల్లు ఇన్ఫెక్షన్ అవడంతో వారు శ్రీరాం తాతయ్యని ఆశ్రయించగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి వెనువెంటనే 10 లక్షలు మంజూరు చేయించారు. ఆ సమయంలో కుమారుడి వైద్య నిమిత్తం ఎంతైనా సరే ప్రభుత్వం ద్వారా నేను చేయిస్తానని మాట ఇచ్చి భరోసా ఇవ్వటం జరిగింది. అనంతరం వారికి అంకుర హాస్పిటల్ లోనే వైద్యం చేయడం జరుగుతుంది. కానీ వైద్య ఖర్చుల నిమిత్తం మరల రెండవసారి డబ్బులు అవసరం అయి వారు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)ని ఆశ్రయించగా ఎమ్మెల్యే నాగరాజుని తీసుకొని వెళ్లి ప్రత్యేకంగా ముఖ్యమంత్రి తో మాట్లాడి వారు చాలా పేద కుటుంబానికి చెందిన వారని వారికి ఇప్పుడు ఎల్ఓసి మంజూరు చేస్తేనే కుమారుడు వైద్యం చేయించుకొని సురక్షితంగా ఉంటారని చెప్పి సాధ్యంకానీ దానిని ముఖ్యమంత్రి ని ఒప్పించి మంగళవారం రెండవ ఎల్ఓసి 5,00,000 మంజూరు చేయించి ఆ యొక్క పత్రాలను అంకుర హాస్పి టల్లో కొత్తా నాగరాజు దంపతులకు ఇవ్వడం జరిగినది.



తనపై సహృదయంతో రెండవ ఎల్ఓసి చేయించినటువంటి ఎమ్మె ల్యే తాత య్యకి మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కొత్తా నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు.

## అవగాహనా రాహిత్యంతో ఓటర్లకు సమస్యలు



**గంపలగూడెం మేజర్ న్యూస్:** ప్రస్తు తం పట్టభద్రులంతా ఎమ్మెల్సీ ఓటు వినియోగించుకునేందుకు తహతహ లాడుతున్నారు. గత కొన్ని రోజులుగా, ఓటు హక్కుకై అభ్యర్థులు అర్జీలు చేస్తూ ఉన్నారు. ప్రభుత్వం పలు ఆంక్షలు విధించడంతో వాటిని పూర్తి చేసేందుకు అభ్యర్థులు పడే ప్రయాస అంతా ఇంతా కాదు. ఎమ్మెల్సీ ఓటు న మోదుకు ఆ అభ్యర్థి సాధారణ వాటర్ ఐ ఉండాలి, ప్రభుత్వం గుర్తిం చిన యూనివర్సిటీలో డిగ్రీ పట్టా పొందాలి, వీటికి తోడు ఆధార్ ప్రూపులతో అర్జి చేయాల్సి ఉంటుంది. అర్జీకి సంబంధించిన నకళ్ళపై గెజి టెడ్ అధికారి సంతకం తప్పనిసరి. ఇలా చేసి స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో సమర్పించాలి. ఇవన్నీ చేసేందుకు అభ్యర్థులు మల్లగు ల్లాలు పడుతున్నారు. ఇంతా చేస్తే, తీరా స్థానిక తహసిల్దార్‌కు సమర్పించే సమయంలో ఇలా కాదంటూ, అడ్డగో లుగా తిరస్కరిస్తున్నట్లు అభ్యర్థులు వాపోతున్నారు. ఇప్పటికే అవకాశం ఉన్న అధి, కారి వద్ద సంతకాలు చేయిస్తే, అది సరిపోదంటూ, గంపలగూడెం తహసి ల్దార్ తిర స్కరిస్తున్నట్లు సమాచారం. ఏదైనా విషయంపై ప్రభుత్వం నుండి వచ్చే కొత్త, పాత అంశాలపై అవగాహన పొంది, సదరు అధికారి క్రింది స్థాయి అధికారులకు అవ గాహన కల్పించాలి. కానీ గంపలగూడెంలో మాత్రం ఆ పరిస్థితులు లేవంటున్నారు. అభ్యర్థులు చెబుతున్న పై విషయాలకు వూతమిస్తూ, స్థానిక స్థాసిల్దార్ అదే పనిచేస్తున్నట్లు కనిపిస్తోంది. ఇప్పటికే పలువురు అ ధికారులు ఎమ్మెల్సీ అర్జీల నకళ్ళ (జిరాక్స్)లపై సంతకాలు చేయగా,ఆ అధికా రుల సంతకాలు కుదరదంటూ, తాసిల్దార్ తోసిపిచ్చారు. దీనితో కింది స్థాయి అధికారులు ఆ సంతకాల కింద తాసిల్దార్ చెప్పిన అధికారుల చే మరోసారి అ ట్టే స్టేషన్ చేయిస్తున్నారు. అంతేకాదు కేవలం ఎంపీడీవో ఈవో అండ్ పిఆర్డిలు మాత్రమే సంతకాలు చేయాలంటూ ఆదేశిస్తున్నారు. దీనితో తాసిల్దార్ కా ర్యాలయానికి సంబంధించిన కిందిస్థాయి అధికారులు మొత్తం అతలాకుతల మవుతున్నారు. ఎక్కడ చూసినా ఎమ్మెల్సీ అర్జీల పునరుద్ధరణ పనుల్లోనే నిమగ్న మైనారు. ఈనెల 6వ తేదీ చివరి ఘట్టం కావడంతో ఎవరికివారు టెన్షన్లో ఉన్నారు. ఇటువంటి కీలక సమయాల్లో కిందిస్థాయి అధికారులకు అవగాహన కల్పించి, పని తగ్గించాల్సిన సమయంలో స్థానిక తాసిల్దార్ ఎమ్మెల్సీ అర్జీల విషయమై అవగాహన రాహిత్యంతో ఇబ్బంది పెడుతున్నట్లు సమాచారం. ఈ పరిస్థితుల్లో ఉన్నతాధికారులు కల్పించుకొని ఎమ్మెల్సీ ఓట్ల చేర్పుల్లో ప్రధా నంగా సూచనలు చేయాలని అభ్యర్థులు కోరుచున్నారు.



## నాగేంద్రుని అనుగ్రహం కోసం తరలివచ్చిన భక్తగణం

(మొదటిపేజీ తరువాయి)

సహజంగా ఏర్పడిన నాగేంద్రుని పుట్టలో పాలు పోసి నాగేంద్ర స్వామి అనుగ్రహం పొందేందుకు భక్తులు తరలివచ్చారు. ఈ ప్రాంతంలో వేరొక చోట ఇటువంటి అవకాశం లేకపోవడంతో పెద్ద సంఖ్యలో వస్తున్న భక్తుల కోసం గార్డెన్ నిర్వాహకులు భక్తుల రాకపోకల కోసం, నాగేంద్రుని పుట్ట పరిసర ప్రాంతాలలో అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయడం విశేషం. ప్రతి ఏటా భక్తులు నాగేంద్ర స్వామి అనుగ్రహం పొందేందుకు వస్తుంటారని గార్డెన్ నిర్వాహకులు వెంకటేశ్వరరావు చెప్పారు. సమీప ప్రాంతాలలోని భక్తుల రాకతో పుట్ట చుట్టుపక్కల ప్రాంతంలో సందడి వాతావరణం కనిపించింది.

## హైకోర్టు ఏజీపీగా యువ న్యాయవాది రత్న మూడవత్



**జగ్గయ్యపేట,నవంబర్ 5, మేజర్ న్యూస్ :** మండలంలో బూదవాడ గ్రామానికి చెందిన యువ న్యాయవాది మూడవత్ రత్న ను గౌరవ హైకోర్టులో లా ఆఫీసర్ (అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరు)గా నియమించిన ఏపి ప్రభుత్వ న్యాయ కార్యదర్శి. ఈ సందర్భంగా యువ న్యాయవాది రత్న మూడవత్ మాట్లాడుతూ తన నియామకం కు సహకరించిన శాసన సభ్యులు శ్రీరాం రాజ గోపాల్, ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురాం , న్యాయ శాఖ మంత్రి, ఐటీ మంత్రి నారా లోకేష్, సీఎం చంద్రబాబు నాయుడు, గ్రామ ప్రజలు, హై కోర్టు సీనియర్ న్యాయవాది గింజుపల్లి సుబ్బారావు కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## విజిలెన్స్ ఏవేర్నెస్ వారోత్సవాలు



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** విజిలెన్స్ ఏవేర్నెస్ వారోత్సవాల్లో భాగంగా ఏసీబీ వారి ఆధ్వర్యంలో మచిలీపట్నం లేడీ యాంపిల్ కళాశాలలో నిర్వహించిన వ్యాసరచన, వ్యక్తిత్వ పోటీలలో విజేతలకు మంగళవారం బహుమతులు ప్రధాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కృష్ణాజిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి పి.బి సాల్మన్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధికి అవినీతి రహిత సమాజం అత్యవసరమని అటువంటి సమాజ సాధనకు ప్రతి పౌరుడు కృషి చేయాలని ప్రతి విద్యార్థి నీతి నిజాయితీలను కలిగి ఉండాలని తెలియజేశారు. విజేతలకు అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆయన చేతుల మీదుగా బహుమతులు ప్రధానం జరిగింది. ఈ పోటీలు నిర్వహించడానికి సహకరించిన కళాశాల ప్రిన్సిపాల్ వి. సుందర్ లక్ష్మి నిర్వాహకులు ఎన్ విజయశ ఈ సందర్భంగా సాల్మన్ రాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## దేచుపాలెంలో భూసమస్యలు రీ సర్వేపై గ్రామసభ



**వత్సవాయి,నవంబర్ 5, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో దేచుపాలెం గ్రామం నందు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు రీ సర్వే వల్ల గ్రామసభ నిర్వహించడం జరిగిందని మండల తహశీల్దార్ ఎస్ నరసింహారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఈ గ్రామసభ ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు భూ సమస్యలు, విస్తీర్ణములు, వ్యత్యాసములు, జాయింట్ ఎల్పిఎం,ఖాతా నెంబరు తప్పుగా నమోదైన వాటికి సంబంధించి 55 అర్జీలను స్వీకరించామని ఆయన తెలిపారు. విస్తీర్ణం హెచ్చు తగ్గులకు 43 అర్జీలు,జాయింట్ పీల్డ్ విభజించుటకు 9 అర్జీలు,పేర్లు తప్పులు సరిచేయుటకు 2 అర్జీలు ఇతరుల 1 అర్జీ వచ్చిందని ఆయన తెలిపారు. ఈ సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొల్లం నారాయణ ప్రసాద్,డిప్యూటీ తహసీల్దార్ (రీ సర్వే) ప్రభుకుమార్, మండల సర్వేయర్ అనుష్ కుమార్,విఆర్ఓ కె శ్రీనివాసరావు,గ్రామ సర్వేయర్, రైతులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌హెచ్‌జి ప్రొఫైలింగ్ యాప్‌తో ఖచ్చితమైన వివరాలు



## స్వయం సహాయక బృందం సంఘ సభ్యులకు డేటా వెరిఫికేషన్‌పై శిక్షణ కార్యక్రమం



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** స్వయం సహాయక బృందాల్లో ఉన్న ఖచ్చితమైన వివరాల కోసం ఎస్‌హెచ్‌జి ప్రొఫైల్ ఆప్‌ను మెప్మా రూపొందించింది. అందులో భాగంగా నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న సీతన్న పేటలోని జివిఎస్ఆర్ కళ్యాణ మండపంలో సోమవారం, మంగళవారం మెప్మా సిబ్బందికి రిసోర్స్ పర్సన్ లకు ఎస్ హెచ్ జి ప్రొఫైలింగ్ యాప్ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 16 వేల స్వయం సహాయక సంఘాల 1,60,000 మంది సభ్యుల సమాచారం నవీకరణకు మెప్మా చేపట్టింది. దశాబ్ద కాలంగా సంఘాల సభ్యుల డేటా నవీకరణ జరగలేదు. చాలా సంఘాల్లో సభ్యులు మరణించిన వివిధ ప్రాంతాలకు వలస వెళ్లిన, కొంతమంది రెండు మూడు సంఘాల్లో కూడా ఉన్న బ్యాంకు ద్వారా రుణము సక్రమంగా చెల్లించలేక కొన్ని సంఘాలు మధ్యలోనే నిలిచిపోయాయి అలాంటి వాటిని ఇకపై నవీకరించడానికి పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఎస్‌హెచ్‌జి ప్రొఫైలింగ్ యాప్ ద్వారా సర్వేకు సన్నాహాలు చేస్తున్నారు. సర్వేలో ప్రతి మహిళ సమగ్ర వ్యవహారాలు సేకరించి వారి ఆర్థిక పరిస్థితులు కుటుంబంలోని పిల్లలు ఆధార్, రేషన్ కార్డులు బ్యాంకు ఖాతా వివరాలు రుణాలు వారి జీవనోపాదుల వివరాలు సేకరించినన్నారు. ఈ యాప్ ద్వారా ఇప్పటికే రాష్ట్రస్థాయిలో అన్ని జిల్లాల మెప్మా పీడీలకు విజయవాడలో రాష్ట్రస్థాయి శిక్షణ, సమావేశం నిర్వహించారు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ జెడి అమృత్ డాక్టర్ లత యు సిడిపిఓ ఇన్చార్జి వారి ఆధ్వర్యంలో ఈ నెల నాలుగో తేదీ, ఐదవ తేదీ సర్కిల్ వారీగా ఉన్న ఉద్యోగులు, ఆర్పి లకు శిక్షణ నిర్వహిస్తున్నారు. ఈ నెల ఆఖరి లోపల నూరు శాతం సంఘ స భ్యులు వివరాలు సేకరించడానికి సర్వే పూర్తి చేయడానికి లక్ష్యాన్ని ప్రణాళి కలను తయారు చేసుకున్నారు సంఘ సభ్యుల వివరాలు కోసం పొదుపు సంఘాల్లోని సభ్యులు తాజా సమగ్ర సమాచారం అందుబాటులో లేదు సంఘాల్లో ఎంత మంది కొనసాగుతున్నారు. ఎంతమంది తొలగి పోయారో కొత్తగా చేరిన వారిలో బ్యాంకు రుణాలతో ఉపాధి పొందిన వారు ఎంతమంది వారి సొంత ఇల్లు ఉందా లేదా అన్న వివరాలతో సంఘ సభ్యులు సమగ్ర సమాచా రం అందుబాటులో లేదు. తాజాగా కూటమి ప్రభుత్వం, ఎస్ హెచ్ జి స భ్యులు వివరాల కోసం ఎస్ఎస్‌జి ప్రొఫైలింగ్ యప్‌ను రూపొందించి. కొత్త వివరాలను నవీకరణంచేందుకు సర్వే జరుపనుంది ఇప్పటివరకు సభ్యులు తొలగింపు కొత్తగా నమోదు ఎడిట్ ఆప్షన్ లేనందున వారితో ఎప్పటికప్పుడు వివరాలను సేకరించేందుకు వీలులేని పరిస్థితి ఉండేది ఇప్పుడు ఈ యాప్ ద్వారా అలాంటి సమస్య తిరిగి పోయింది. ఈ శిక్షణ కార్యక్రమంలో మెప్మా సిబ్బంది టెక్నికల్ ఎక్స్పర్ట్స్ డాక్టర్ ఫణికుమార్, శేఖర్, సుజాత, శ్యామల, సిడి వోలు జగదీశ్వరి ఉమామహేశ్వరి, డిఆర్పి రెడ్డి లతా, ఎంఐఎస్ మేనేజర్ లక్ష్మీనారాయణ, సోషల్ వర్కర్ కమ్యూనిటీ ఆర్గనైజర్లు రిసోర్స్ పర్సన్ లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చారుగండ్ల సేవలు స్ఫూర్తిదాయకం





## కితాబునిచ్చిన శాసనసభ్యులు కృష్ణప్రసాదు

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చారుగండ్ల ప్రసాద్ సేవలు స్ఫూర్తిదాయకమంటూ మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు కితాబునిచ్చారు. మైలవరంలో చారుగండ్ల ప్రసాద్ సౌజన్యంతో దివ్యాంగులకు ట్రై సైకిళ్లను శాసనసభ్యులు కృష్ణప్రసాదు పంపిణీ చేశారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ప్రమాణస్వీకారం సందర్భంగా మైలవరం ప్రభుత్వ ఆసుపత్రిలో సీసీ కెమెరాల ఏర్పాటుకు సంబంధించి అయ్యే ఖర్చును తన సొంత నిధుల నుంచి చెల్లిస్తానని చారుగండ్ల ప్రసాద్ ప్రకటించడం పట్ల ప్రత్యేకంగా అభినందించారు. అంతేకాకుండా ప్రభుత్వ ఆసుపత్రిని దాతల సాయంతో అన్ని విధాలుగా సమర్థవంతంగా తీర్చిదిద్ది రోగులకు మెరుగైన సేవలు అందించాలని శాసనసభ్యులు కృష్ణప్రసాదు సూచించారు. ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ఆదేశాల మేరకు మైలవరం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు రోగులతో సమన్వయం చేసుకుంటూ అత్యుత్తమ సేవలు అందించే విధంగా కృషి చేస్తానని ప్రసాద్ తెలిపారు.

# తెలుగు జాతి ఉన్నంతకాలం, తెలుగుదేశం పార్టీ ఉంటుంది

## తెలుగుదేశం పార్టీ పుట్టిందే ప్రజల కోసం..

## తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి పి.వి. ఫణి కుమార్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశాల మేరకు మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ లో తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి, 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్, 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గంజాల రవికుమార్ డివిజన్లో ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చేస్తూ, డివిజన్‌లోని ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, ఆ సమస్యలను మంత్రి కొల్లు రవీంద్ర దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇస్తూ డివిజన్‌లో మంగళవారం పర్యటించారు, ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ప్రజల కోసం, ప్రజల ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. తెలుగు జాతి ఆత్మగౌరవం నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించిన స్వర్గీయ ఎన్టీఆర్ ప్రజలే దేవుళ్ళు, సమాజమే దేవాలయం నినాదంతో ప్రతి ఒక్కరి గుండెల్లో తెలుగుదేశం పార్టీని నింపారన్నారు. అదే బాటలో చంద్రబాబు పనిచేస్తున్నారు అన్నారు. చంద్రబాబు నాయకత్వంలో ప్రజల సంక్షేమం కోసం ప్రజల కష్టాలు తీర్చడం కోసం తెలుగుదేశం పార్టీ నిరంతరం పనిచేస్తోంది అన్నారు. తెలుగు జాతి ఉన్నంతకాలం తెలుగుదేశం పార్టీ ఉంటుందన్నారు. ఎన్నికలలో చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం విజయం సాధించిందని, ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రకారం చంద్రబాబు ప్రతి హామీని నెరవేరుస్తూ, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం చంద్రబాబు నిరంతరం పనిచేస్తున్నారు అన్నారు. గత వైసిపి పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో అధోగతి పాలు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఆర్టీసీ చైర్మన్, కొనకళ్ళ నారాయణరావుల సారాజ్యంలో 45వ డివిజన్ లో డివిజన్ ప్రజల అవసరాలను తీర్చే విధంగా అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తాము అన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకునేందుకు డివిజన్ లో ప్రజలు పెద్ద ఎత్తున ముందుకు వస్తున్నారు అన్నారు.



# మంటాడ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**పామర్రు నవంబర్ 5 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజకవర్గం పమిడి ముక్కల మండల పరిధిలోని మంటాడ గ్రామంలో వేంచేసియున్న శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో మంగళవారం నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పాములను పూజించే పర్వదినమైన నాగుల చవితి సందర్భంగా భక్తులు ఉదయం నుంచే ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేసి పుట్టలో పాలు పోశారు. మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్చారణల మధ్య ఆలయ అర్చకులు పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి చేసిన ప్రత్యేక అలంకరణను దర్శించేందుకు భక్తులు దూర ప్రాంతాల నుండి కూడా తరలివచ్చారు. పూజారులు విశేష పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రాంగణంలో పాములను పూజించే ఆనవాయితీగా నాగరాజు వ్రతం నిర్వహించగా, మహిళలు తమ కుటుంబ సభ్యుల సుఖసమృద్ధుల కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి





**కంచికచర్ల మేజర్ న్యూస్ :** స్థానిక జుజ్జూరు రోడ్డులో వేంచేసియున్న శ్రీ నాగేంద్ర స్వామి ఆలయంలో మంగళవారం నాగులచవితి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో స్వామిని దర్శించుకున్నారు. తెల్లవారుజామున నుండే భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్ని స్వామి వారికి పాలు పొంగళ్ళు చేసి నైవేద్యం సమర్పించుకున్నారు. పుట్టలో పాలు పోసి స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## సేకరించిన అప్లికేషన్లను అధికారికి అప్పగించిన టీఎన్టీయూసీ నేతలు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్నికల ఓట్ల నమోదు ప్రక్రియలో భాగంగా ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేయుచున్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌కి మద్దతుగా టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జోన్ – 3 ఇంచార్జి రెంటపల్లి శ్యామ్ ఆధ్వర్యంలో కార్మికులలోని గ్రాడ్యుయేషన్ చేసిన వారి నుండి వారి డేటా సేకరించి అప్లికేషన్ ద్వారా ఓట్ల నమోదు కొరకు అధికారులకు అందించారు. ఈ కార్యక్రమంలో టీఎన్టీయూసీ జిల్లా కార్యదర్శి పళ్లెం సుబ్బారావు, మైలవరం నియోజకవర్గం అధ్యక్షులు బూరుసు శివ పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999